# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

గురువారం 7 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 7, 2023

KAMAREDDY

పేజీలు : 8
PAGES









డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బాబాసాహెబ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. చందూర్ మండలంలోని ఘన్‌పూర్‌లో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.

## రాజ్యాంగ నిర్మాతకు నివాళి

-లోపలి పేజీల్లో..

## వైభవంగా రథోత్సవం

- తరలివచ్చిన వేలాది మంది భక్తజనం
- అగ్ని గుండాలు దాటిన భక్తులు
- కాలభైరవస్వామి జన్మదిన వేడుకలు సంపూర్ణం

-8లో..



కాలభైరవస్వామి ఉత్సవాల్లో భాగంగా అగ్నిగుండాలు దాటుతున్న భక్తులు

## ఇదేం 'వరుస'

గ్యాస్ ఏజెన్సీల ఎదుట వినియోగదారులు బుధవారం బారులు తీరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ ఇస్తామని ప్రకటించింది. ఇప్పుడు అధికారంలోకి రావడంతో కస్టమర్లు కేవైసీ అప్‌డేట్ కోసం ఏజెన్సీలకు పరుగులు పెట్టారు. కాంగ్రెస్ ఇస్తుందో లేదో కాని జనం వరుసకట్టడం గమనార్హం.



నిజామాబాద్‌లోని భారత్ గ్యాస్ ఏజెన్సీ ఎదుట బారులు తీరిన వినియోగదారులు





నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం

# సాగుకు సన్నద్ధం

## నిండుగా నిజాంసాగర్

- యాసంగి పంటలకు ఢోకా లేనట్లే..
- త్వరలోనే నీటి విడుదల
- సంతోషంతో సాగుకు సన్నద్ధమైన రైతులు
- ముందస్తు నాట్లు వేసేందుకు సన్నాహాలు
- 1.45 లక్షల ఎకరాల్లో పంటల సాగు

వివరాలు 3లో

నిండుకుండలా తొణికిసలాడుతున్న నిజాంసాగర్.. ఆయకట్టుకు భరోసానిస్తున్నది. ప్రాజెక్టులో ప్రస్తుతం 16.16 టీఎంసీల నీరుండడంతో పంటల సాగుకు రందీ లేకుండా పోయింది. దీంతో ఆయకట్టు రైతాంగం ఉత్సాహంగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమైంది. ఈ యాసంగిలో నిజాంసాగర్ మొదటి ఆయకట్టుతో పాటు అలీసాగర్ 49వ డిస్ట్రిబ్యూటరీ వరకు 1.45 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించనున్నారు. ఎన్ని తడులు ఇస్తారు, ఎప్పటి నుంచి నీటిని విడుదల చేస్తారనే దానిపై ఇంకా స్పష్టత రాకున్నప్పటికీ రైతులు పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే కొంత మంది రైతులు నార్లు పోశారు. నీటి విడుదల ప్రారంభం కాగానే నాట్లు వేసేందుకు సన్నద్ధంగా ఉన్నారు.

– నిజాంసాగర్, డిసెంబర్ 6